# ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1951 సం॥ జూన్ 10-వ తేదీ, ఆదివారము


## యావద్భారత పోటీలో మూడవ బహుమతిపొందిన కథ

# పఠాన్

కథకులు • శ్రీ వి యస్. మీనన్

అరాచకం పిచ్చిలేవడితో తాండవమాడు తోంది, ఏవంకచూచినా హత్యాకాండలూ, బూటలూ, గృహదహనాలూ, తెరిపి లేకుండా సాగిపోతున్నాయ్ మతంపేర మానవుణ్ణి మానవుడు హత్యచేయటం, పాడిపటం, కరవటం, చించటం, చీల్చటం,హిందువులూ, ముస్లిములూ -ఒకరిపాడ ఒకరికి కనుపించితే చాలు కత్తిబారాలు రోడ్లమీద కారాకుల్లా డుల్లి పోతున్నాయ్ మానవ హుంకారికత అవిధంగా దగ్ధపటలమై మట్టిగలిసిపోతోంది

ఆ హత్యాకాండలోనుంచియించుమించు ప్రాణాలు దక్కించుకుని బయటపడ్డామనే అనుకున్నాం హిందువులూ, సిక్కులూ భారతదేశానికి వచ్చేయ్యడానికి మకాముగా యేర్పాటుచేసుకున్న కాందిశీక కేంద్రానికి చేరుకున్నాం పోమవారంనాడు, సైనికరక్షణలో అందర్నీ పరిహద్దు దాటించటానికి యేర్పాట్లు జరుగుతున్నాయ్

ఈ స్థితిలో ఢిల్లీలోని మా ప్రధాన కార్యాలయంనుంచి, హఠాత్తుగా, ఒక తంతివార్త వచ్చింది ఢిల్లీలో చెలరేగిన గృహదహనాలలో, ఢిల్లీలోని మా ప్రధాన కార్యాలయంలోవున్న రికార్డులన్నీ తగులడిపోయాయట నేను లాహోర్ వదలి పెట్టి బయట జేరవలసిన తప్పనిసరిపరిస్థితి యేర్పడితే, లాహోరు కార్యాలయంనుంచి ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలన్నిటినీ, ఏవిధంగా నైనాసరే, తప్పకుండా చెంట తీసుకుని వల సిందిగా ఆ తంతివార్తలో వున్నది.

నాకు రెటూతోచడేదు లాహోరులో మా కార్యాలయం, ప్రధానమైన ముస్లిం ప్రాంతంలో వుంది అక్కడికివెళ్ళి కైల్సు తీసుకురావటానికి ప్రయత్నించట మంటే, నేనూ, మృత్యువుతో చెలగాటానికి దిగటమే

కాని వెళ్ళకపోతే ఏమిజరుగుతుంది?— నేను, యీ నౌకరీలో ఇరవైయేళ్ళపాటు గా పనిచేస్తున్నాను. ఫారిన్ సమాప్తి దగ్గర్నుంచి, యీ ప్రాంతానికి ప్రధానాధికారి హోదాలో వచ్చాను ఇరవై సంవత్సరాలపాటు తిన్న ఉప్పు పులుసూ యింతలో మరిచెయ్యగలా?

రాత్రి పదిగంటలు దాటింది, నా కుర్రాడూ, భార్యా పగలంతా అలసిపోండి గాఢంగా నిద్రపోతున్నారు కుర్రాడు, పట్టు దారాలతో తయారుచేసిన పక్కబల్లమ్మీద గుండెలపమీద్రుతుకు నిద్రపోతున్నాడు అక్కడున్న రెండుమూడు జాజికాయ పెళ్ళ పెట్టెల్ని ఒకచోటికిలాగి పక్కగాఅమర్చి దానిమీద వొత్తులాగా, చినిగిపోయిన కంబళిముక్కతుచుకుని, కాళ్ళు డొక్కలోకి ముడుచుకు పడుకుంది, నా భార్య ఆ కాయ్యపెట్టెలమీద మంగళాభాగంలో కాస్త స్త్రీత్వంచేసి తెల్లగావున్న తన పాదదారిని, నేను పడుకోవటానికి ఏర్పాటుచేసింది

నిద్రపోతున్న ఆ యిద్దరు అప్రమత్తంగా తక్కుతుణం దిసులుగాచూచి తిప్పనిసరి బ్యాతిగా నెమ్మదిగా కాళ్ళీడ్చుకుంటూ బయటికి వచ్చేశాను

ఎక్కువసేపు ఆలస్యంగా నెమ్మకుండాఅన్నీ సరదకాలమారా చేసుకున్నాను టార్చిలైటూ, అయిదుగుళ్ళ రివాల్వరూ, కోటు జేబులో వేసుకున్నాను సైకిలుమీద బయలు దేరాను ఫ్రాక్టరీవీధుల్లో తిరుగుతూ పోతున్నాను బాగా చీకటిగా వుండటంచేత

కేశ సంపదకు

రీటా కుదళ్లకు జీవమునిచ్చి నిగనిగలాడు నిడుపాటి కురులను పెంచే అద్భుతమైన హెయిర్ టానిక్; తలవెండ్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల మొదలైన కలుగు వ్యాధులకు రీటా అమోఘమైనది. మీరు కూడ నేటినుండియే రీటా వాడుడ.

రీటా

హెయిర్ టానిక్

తొందరగాపోవటానికి వీలు గాలేదు

ఆ విధుల్లో అక్కడక్కడి పక్కలు నా సైకిలుమీదికి యెగబడటం మొదలుపెట్టాయి ఒకచోట, రోడ్డు మలుపుతిరగబలసి వచ్చింది నా సైకిలు రోడ్డుకు అడ్డంగా పడివున్న దేనికో గుద్దుకుంది నేనూ సైకిలూ కూడా తెలక్రిందులైపోయాము. లేచి ఒళ్లు దులుపుకుని టార్చిలైటు వేసిచూశాను

కళేబరం!—తొలి యవ్వనంలో వున్న అందమైన సిక్కుజాతిపడుచు! మనిషి చచ్చినా శరీరంలో ఇంకా వేడి చావలేదు ప్రాణం పోయేవరకూ ఆస్త్రీని చెరచటంతో ఆ హంతకులకు తృప్తి తీరలేదు యౌవనోదయంతో ఉవ్వెత్తుగా పొట మరించిన ఆ అభాగ్యురాలి స్తనాలను రెంటినీ కరకుకత్తులతో కోసివేశారు-ఆ మూపు కండరాలు అక్కడే దుమ్ములో పొరలాడుతున్నాయ్ భయంతో బయటికి గోల్లా పొడుచుకువచ్చిన కనుగుడ్లు మీది కంగారు చూపు ఇంకా అలానే నిలిచివుంది తెరచుకుపోయిన నోరు 'రెండు చుక్కలనీళ్లు పొయ్యండి' అని మూగపంజ్జాగా అర్థిస్తున్నట్టు భ్రమ గొల్పుతున్నది నెమ్మదిగా రెప్పలు రెండూ మూసివేశాను జేబురుమాలతీసి నగ్నంగావున్న ఆస్త్రీ కటిపైన కప్పాను

పంపు తిరిగిపోయిన 'హాండిల్ బార్' సరి చేసుకుని తిరిగి ముందుకు సాగాను

ఫ్రాక్టరీ గేటుదగ్గిరికి చేరవరికి 11 గంట లైంది చర్చిలోనుంచి గంటలు వినిపించుతున్నాయ్ నెమ్మదిగా సైకిలుదిగి కాలు కింద పెట్టానో లేదో—ఉరుములా నవాలుగా ఒక కేక!—

"నిల్చో!—ఏయ్!—ఎవరక్కడ?"—తుపాకి సర్దీ చీకట్లో ధగధగా మెరిసింది

"నేనే చౌకీదార్"-అంటూ నెమ్మదిగా సమాధానం చెప్పాను-జేబులో వున్న రివాల్వరు తడుముకుంటూ.

'మీరా!'—దటుక్కున తుపాకి దించేసి కోటు బొత్తాములు, తలపాగా, మీసాలూ సరిచేసుకున్నాడు నిట్టనిలువుగా నుంచుని "సలాం" అంటూ మామూలు మర్యాదపద్ధతిని సైనికవందనం చేశాడు

"చౌకీదార్!—చప్పుడు లేకుండా నెమ్మదిగా గేటు తెరు"

కాళీతీస్తూ అన్నాడు—'క్షమించండి—నేను తమకు చెప్పదగ్గవాణ్ణికాదు—కాని మీకు యింత తెగిపోయి కథవార్త నుంచా, గూండాలు, మీకోసం, యీ ఫ్రాక్టరీ చుట్టూ ఎన్నో సార్లుతిరిగిపోయారు త్రోవలో ఎక్కడన్నా కాపలా వేసివుంటే వేసివుండవచ్చు కూడా వెంటనే మరదైనా పక్కదారినైనా తప్పుకుని పారిపోండి!"

"చౌకీదార్!"—

"కాదు బాబూ!—నా మనవి వినండి—పారిపొండి—అమ్మగారికి, అధం కుధం తెలియని చిన్నతనం చిట్టిబాబు, మరీ పసికూనవు నాటా వినండి బాబూ!—వెళ్లిపొండి!"

ఒకవేపున ఆదుర్దా—మరో కవేపున అనుమానం కుర్రవాడు—కజకజా ఒణికిపోతున్నాడు

'చౌకీదార్!—యివన్నీ ఆలోచిస్తూ కూర్చునేటంత సావకాశం లేదు అయినా నీపలుకు రెండుకులే! — ఆఫీసులోనుంచి అవసరంగా కొన్ని కాయితాలు తీసుకుపోవాలి—హెడ్డాఫీసువాళ్ల ఉత్తరువు—తియ్యి తియ్యి' గేటు తియ్యి!"—

"చిత్తం"—

గేటు తెరిచాడు—నెమ్మదిగా బళ్ళి వణుక్కుంటూ, ఆఫీసు గదికాళరతీశాను టార్చిలైటు వెలుగులో కావలసిన కాయితాలేవో వెతికి తీశాను ఆ కట్టను జేబులో పెట్టుకుంటున్నాను "బాబుగారూ! కొంప పోయింది!- ఆ వెధవలు రానే వచ్చేశారు!!" అంటూ అతను కంగారుగా లోపలికి పరుగెత్తు కొచ్చాడు

మంటలు రేగుతున్న కొగడాలు చేతుల్లో పుచ్చుకుని ఒకతండా తండా ఫ్రాక్టరీకి 200 గజాల దూరంలో కట్టెదుట కనుపించారు "పాకిస్థాన్ జిందాబాద్! హిందూస్థాన్ ముర్దాబాద్!" అంటూ బొబ్బలు పెడుతున్నారు నా అంత్య ఘడియలు సమీపించాయనుకొన్నాను పక్కపిల్ల బొమ్మను గుండెలకు హత్తుకుని నిద్రపోతున్న బిడ్డ జ్ఞాపకమొచ్చాడు నా కోసం, కాయిల్లాలు తన కుడి ప్రక్కనేవేసి అట్టి పెట్టిన పక్క తలుపుకు వచ్చింది ధగధగతుల్లో చేరుకోవటానికి పందిర్లుగాయాను చౌకీదారుతో అన్నాను: అబ్దుర్ రహీం! యిన్నాళ్లుగా కలిసి ఉప్పుపులుసూతిని బ్రతికావు కంపెనీకి ద్రోహం చెయ్యవుగదా"

'సాహెబ్! పఠాన్ విడ్డను!'-అన్నాడు సగర్వంగా నిల్చుని

'సరే!- అయితే యీ కాయితాల కట్ట తీసుకో-వీటిలో చాలా ప్రధానమైన కాయితాలున్నాయ్!- ఈ కళ్లోలాలు ఆగిపోయిన తరువాత వీటిని జాగ్రతగా మన ఢిల్లీ ప్రధాన కార్యాలయానికి అందజెయ్యి

ఆ కాయితాలకట్ట తీసుకుని తన టేబుల్ జేబులో వేసుకున్నాడు

'జాగ్రత్త!'- అని తిరిగి హెచ్చరిక చేశాను.

'పఠాన్ విడ్డను సాహెబ్!' అని తిరిగి హామీ యిచ్చాడు- 'బాబూ! అయితే ఇక మీ సంగతేమిటి?' అన్నాడు

కోటు జేబులోనుంచి రివాల్వరుతీసి అతనికి చూపించాను 'అయితే' వుండండి!- ధాన్ కడపటి గట్యంతిరంగా వాడదాం- మరో చిన్ని ప్రయత్నం చేదాం, అన్నాడు. నా సైకిలు తెచ్చి ఆఫీసుగదిలో కాపేసి గదికి తాళంవేశాడు తాళంచెవి జేబులో వేసుకుంటూనే కార్ పెడ్డులో! పరుగెత్తి కల్లటి బురఖాఒకటి తీసుకొచ్చాడు 'అతిబాలవుడు ఇలానాచేతికిచ్చి త్వరగా యీ బురఖాకప్పేసుకోండి!' అనిచెప్పి పారిపోయాడు

తెలుగుసంధాను తో అపేక్షతో, కాళ్లపాయిజా జాగుండెడడ అతనికి వినిపించకుండా వుండాలని,రహీం! నీకు పెళ్లి కాలేదు కదా! ఆడవాళ్లు కనుకు నేతబురఖా యెక్కడిదీ?" అన్నాను

'ఏదో! క్షమించండి బాబూ!'—అన్నాడు—నీళ్లు పడ్డఅముఖం మీదికిబిరుసుగడ్డానికి మీసాలకూ మధ్యనుంచి చిరునవ్వు 'ఆగేల' నుని ప్రపరించింది పది సంవత్సరాల క్రిందటి అతన్ని నేను యెరుగనదును అతని చిరునవ్వు మొదటం చూచింది ఆ నాటే— అదీ మృత్యుముఖంలో నిల్చునివున్న తరుణంలో.

గూండాలు గేటుదగ్గిర చుట్టేశారు రహీం కర్జించాడు— 'ఆగండి!—ఎవరక్కడ గూండాలు ప్రతిగర్జన చేశారు 'పాకిస్థాన్! జిందాబాద్!'

రహీం తిరిగి "సలాం అలీకుం" అప్రత్యభివాదం చేశాడు అగూండా దళానికి నాయకుణ్ణని రొమ్ము విరుచుకుంటున్న ఒక యువకుడు ముందుకొచ్చి 'రహీం! ఆకాఫిర్ మీ యజమాని ఇంటికొచ్చాడు--ఎక్కడున్నాడో చూపించు' అన్నాడు

'రాలేదే!—ఆకాఫిర్ గాడు ఎన్ని గుండెల్లో ఇక్కడికి కొస్తాడు' అని తడుముకోకుండా సమాధానం చెప్పాడు రహీం

'అహా! పళ్లే చెప్పావ్!—ఈ బుర్కా యెవరూ?—గోడసీడిలో పక్కతున్న నా దగ్గిరకొచ్చి ముసుగు తొలగించటానికి ప్రయత్నించాడు.

రహీం పెద్దపెట్టున సింహంలా ఉరిమాడు 'బజ్మాత్! 'ముస్లిం కౌరత్ ఖుదా మీద పెయ్యివేస్తావ్ రా చే!—ఆరే పాకిస్థాన్‌లో యెందుకున్నావురా బజ్మాత్!'—అంటూ తుపాకి మడమతో ఒక్కపోటు పొడిచాడు

'సుహాన్ అల్లా—సుహాన్ అల్లా—అ వెధవకి బలేశక్తి వచ్చింది' అంటూ తిక్కనగూండా లంతా పగలబడి నవ్వారు

దెబ్బతగిలిన దండపెయ్యి తడుముకుంటూ ఆ గూండాలాయకుడు గులాం తిరిగిరోషంగా ప్రశ్నించాడు:

'అయితే ఆ బుర్కాలో వున్నదెవరు?'

'నా భార్య'—

'అల్లామీద ఒట్టెయ్యి'

'ఒట్టు'

'ఆ కాఫిర్ గాడు, ఇక్కడికి రాలేదన్న మాట?'—

'లేదు'—

'సైకిలుమీద యిటు రావటం చూసిన వాళ్లున్నారు'—

'అయితే వాళ్ళనేపోయి అడుగు'

గులాంకుమార్లు నుండి పోయింది "పాకిస్థాన్ జిందాబాద్!!" అని కప్పుకొట్టి అరిచాడు "కాఫిర్ స్థాన్ ముర్దాబాద్", అంటూతక్కినవాళ్ళంతా ప్రతిధ్వనించేశారు

'ఈ ఫ్రాక్టరీకి నిప్పుపెట్టండి ఆ కాఫిర్ తొత్తుకొడుకుదాల్లో దాక్షం చేయడిచస్తాడు'

ఆజ్ఞ యివ్వటమే ఆలస్యం పెట్రోలు పోసి ఫ్రాక్టరీకి నిప్పుపెట్టారు 'పాకిస్థాన్ జిందాబాద్! హిందూస్థాన్ ముర్దాబాద్!' అని వెర్రికేక లెట్టుకుంటూ బయలుదేరి వెళ్లి పోయారు అవును మరి వాళ్లు చేయవలసిన ఘనకార్యాలు ఇంకా చాలా వున్నాయ్ గాదూ!

ఆపాదమస్తకం యింకా నేను ఒణుకుతూనే వున్నాను ఫ్రాక్టరీ మండిపోతున్న జ్వాలల వెలుగులో ఆ పఠాన్‌వీరుని ముఖంవంక చూశాను మామూలుగా మడ్డిగారు తూవుంటే అతని ముఖం ఇప్పుడు ఏదో ఉజ్వలంగా కనుపించుతోంది కాని అతి శాంతంగానూ, గంభీరంగానూ మాట్లాడుతున్నాడు

'పాహెబ్! ఈ ముస్లిం ప్రాంతంనుంచి ఏదో విధంగా మిమ్మల్ని బయటికి జేరుస్తాను మీ పుణ్యమాయిరిగాని మీరుమాత్రం మళ్లీ ఈ వాయలు కళ్ళే రాబోకండి

నా చెయ్యి బుచ్చుకుని కబకబా నడుస్తున్నాడు అతని ఉక్కు పిడికిలిలో నా చెయ్యి ధగధగా మండుతోంది మేము హిందువులుండే ప్రాంతానికి చేరవగా వచ్చాం హఠాత్తుగా ఒకలారీ మలుపుదిగిరి మాముందుకు వచ్చి ఆగింది "హిందూస్థాన్ జిందాబాద్! పాకిస్థాన్ ముర్దాబాద్!"అని ఆ లారీలోవున్న జనం బొబ్బలు పెడుతున్నారు అయిదారుగురు నీళ్ళుల బ్రహ్మరాక్షసుల్లా ఆ లారీలోనుంచి బయటికి దిగారు 'పెళ్లాముని పెంటేసుకుని వెన్నెల కీకారు బయలు దేరావురా పందీ' అంటూ అందులో ఒకడు వికటాట్టహాసంగా నవ్వాడు మరొకడు జాముసుకు చించేశాడు

'ఏమిటీ! మీనాక్షి గారా!' అని తెల్ల బోయాడుఅవ్యక్తి అతనికినాకుపరిచయముండి చాలా గౌరవంగల వంశంలో పుట్టినవాడు మంచి సంస్కృతిగల పెద్దమనిషని కూడా నేనెరుగుదును లాహోరు రోటరీక్లబ్బుకు కార్యదర్శిగా పనిచేశాడు కూడా 'మీనన్ గారూ! ఏమిటిది? అన్నాడుఆశ్చర్యపడుతూ

'పర్దార్ జీ'-అని వేడుకోలుగాఆర్థించాను తుపాకిని మా ఫ్రాక్టరీ పహరావానికి—ముస్లింగూండాల చేతుల్లో నుంచి, యిప్పుడే నన్ను కాపాడి రక్షించాడు—దయవుంచి అతన్నేమి చెయ్యకండి అని చేతులుబట్టుకున్నాను

'హా! హా! హా!—' అంటూ పగలబడి పెద్దపెట్టున వికటంగానవ్వాడు ఈతురకాణ్ణి యేమి చెయ్యిద్దాంటారా? - అలా అలారీలోకి తొంగి చూడండి'

లోపలికి తొంగిచూచాను, పదిపన్నెండు మంది ముస్లిములు—ఆడవాళ్లూ, మగవాళ్లూ, పిల్లలూ జాల్లోపడున్నారు కాళ్లూ చేతులూ కాళ్ళతో కట్టేసి వున్నాయ్

'చూశారూ! వాళ్లందరికీ విందుచెయ్యబోతున్నాం' అన్నాడు ఆమొదటి పెద్ద మనిషి, వికటహాసంగా-మళ్ళీ తుణంలో రుద్రమూర్తిలాలేచిరిహీనుని మెడబట్టుకున్నాడు.

'పర్దార్ జీ!—కాస్త వామాట వినండి' అని మళ్ళీ చేతులు బట్టుకు బ్రతిమిలాడాను అతను ముస్లిం అనేమాట నిజమే—కాని 'అతను ఒకహిందువుప్రాణాన్ని కాపాడాడు అనూట మరిచిపోకండి'—

'ఎచ్చే! మరిచిపోతాడుటండీ మీ జర్రిగానీ—మరిచిపోవటాలూ, క్షమించటాలూ యివన్నీ యేనాడో పోయినై మీనన్!జీ ఇంతపాటి దగ్గరికి తీసుకుని, నేను యిప్పటికి ఒక యిరవై సంవత్సరాలనుంచి ఒక ముస్లిం కుర్రాణ్ణి పెంచాను వాడు నేను యింట్లో లేకుండా చూచి తన స్నేహితుల్ని తీసుకొచ్చి నాభార్యనూ నాముగ్గురు కూతుళ్ళనూ హత్యచేశాడు ఆ కేవాలు ఇంకా నాయిల్లో అలా నేపడివున్నాయ్—కావలిస్తే అటువెళ్లి చూడండి మీనన్‌జీ! ఇది దయా దాక్షిణ్యాలకు అవకాశమున్న సమరంకాదు - రక్తానికి రక్తం - ప్రాణానికి ప్రాణం-మరో గత్యంతరం లేదు'అ—యన ఆవేశంతో గజగజాచారిలా ఒణికిపోతున్నాడు.

'మద్రాసీ అయినా-మహమ్మదీయుడైనా రెండూ ఒకటే - ఇద్దరికీదాఖా నేను కనుక్కుంటా వాగండి' 'అంటూ మరొక తిక్కయువకుడు తుపాకితో పహారీలోనుంచి బయటికిదూకాడు

'కోడు మయ్యి!-' అంటూ ఆ నాయకుడు ఆ యువకుడికి అడ్డంవచ్చి అవేళాడు మళ్లీ నాదగ్గరికి ఇలా అన్నాడు - 'మీనన్ గారూ! మీరు దక్షిణాదినుంచివచ్చారు,దక్షిణాదికి వెళ్లిపోండి'—

'అయ్యా!' అంటూ కాళ్లావేళ్లాబడి బ్రతిమిలాడుతున్నాను- రహీం అడ్డం వచ్చి నన్ను యిరవలికి లాగాడు-'మీరు అవసరంగా వాకోసం బిగిలా పడకండి-రహీం పఠాను విడ్డ!- పఠానుపీరుడికి పుట్టాడు మృత్యువునుచూసి వాతింండి యెన్నడూ జంకిన పాడుబోతుకాదు—ఇలా యీకాగితాలు తీసుకోండి!-' కోటూపాగా పరిచేసుకునినిట్టనిలవుగా ఆకాశంలోకి నిల్చున్నాడు మూపుల పద్ధతిని నా వంకతిరిగి సైనిక వందనంచేసి, కాయితాలకట్ట నా చేతికిచ్చాడు పెంగున ఒక్కదూపు పనక్క దూకాడు

'కాఫిర్ వెధవల్లారా! కాసుకోండి!' అని సవాలుచేసి రివాల్వరు మీట నొక్కాడు ఒక నిక్కు రాలిపోయాడు మరొకబ్బ మరో నిక్కు—మరోబ్బ మూడోనిక్కు అవతలబాళ్లల్లో నుంచి ఒకదఫా మూడు గుండ్లు దూసుకువచ్చినై పఠాన్‌చేతిలోనుంచి రివాల్వరు జారి క్రింపబడిపోయింది - క్రిందమూలిపోతూఉపిరితిత్తులలోవున్న శక్తినంతా జుంబించుకొని ఆకాశం అద్దుపోయేట్టు బొబ్బపెట్టాడు- 'పాకిస్థాన్ జిందాబాద్!'-

[మళయాళీమాతృకకు అనువాదం]

"ఆడబ్రతుకు" చిత్రంలో త్రిరంజని, మల్లిక

## సినిమా

జనతా (పల్లావరం) 'సంసారం' తెలుగు
కాసినో 'పాతాళభైరవి' అరబం
పన్ 'అపూర్వ సహోదరులు' ,,
గెయిటీ, సరస్వతి, బ్రాడ్‌వే } విచ్చుగత్తె ,,
హారగన్, క్రౌన్ } 'ఒకరాత్రి' ,,
కపాలీ 'మర్మయోగి' ,,
కినిమాసెంట్రల్ తుపానురాణి
అశోక్ 'జాదూ' (హిందీ)
పెలెస్టు 'ఆఫ్‌సవ' ,,
స్టార్ 'పబ్‌నమ్' ,,
మహారాణి పీప్‌మహల్
బెల్లింగ్టన్ 'దిన్‌రాత్' ,,
ప్రభాత్, పాకర్ } 'మధుబాల' ,,
చిత్రా 'ఆకాష్'
New Globe Desert Hawk
Midland Tarzan Escapes
Minerva Malaya
New Elpinstone Pigmy Istand

### మధుబాల

'రంజిత్'వారు నిర్మించిన ఈ చిత్రంలో మధుబాల, దేవ్‌ఆనంద్ ప్రధాన పాత్రలు నిర్వహించారు దర్శకులు శ్రీ ప్రహ్లాదదత్ చిత్రంలో మంచి మంచిపాటలు చాలావున్నాయ్ డబ్బుగల పెద్దయింటి పడుచు ఒక బీదవాణ్ణి ప్రేమించి పెళ్లిచేసుకుంటుంది అదీ యీ చిత్రంలోని కథా వస్తువు కథాసంవిధానం వాస్తవిక పరిస్థితులకు విరుద్ధంగావున్నా చిత్రం ఆహ్లాదదాయకంగా నేవుంది

## వారఫలాలు

జూన్ 10 వ తేదీ మొదలు
16 వ తేదీ వరకు

శ్రీ రావినూతల ఆంజనేయులు

### గ్రహస్థితి

రవి 15 ఉదయంవరకు కుజబుధులతో (వృషభం) తర్వాత (మిథునం) గురువు (మీనం) శుక్రుడు (కటకం) శని (కన్య) రాహువు (వృశ్చికం) చంద్రుడు (కటక, సింహం, కన్య, తులల్లో)

### గ్రహరాశ్యంతరయోగములు

10 కుజరాహు (శేంద్రం) 12 బుధశుక్ర (త్రికకాదశం) 14 కుజనెప్ట్యూన్ (కోణం) 15 గురుబుధ (త్రికకాదశం) 16 బుధరాహు (శేంద్రం).

### మార్కెట్టు మార్పులు

వెండి-బంగారాలు 11, 12 స్వల్పతేజీ 18, 14 రెండు వైపులా 15 అభివృద్ధి 16 నిలకడ

వాటాలు తాత్కాలికప్రస్తుత్వం కొంచెం తగ్గి మరల హెచ్చుతగ్గులు పసుపు మందంలో యుంటుంది చేయకనగలు, అనిశెలూ, నూనెలూ హెచ్చి తిగ్గుతగ్గి

### మీలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారంలో 18 ఉదయం వరకు వృత్తి వుద్యమాల్లో ముఖ్య కార్యక్రమం సదుపదు ఆరోగ్యం కూడ తగ్గుతుంది సంఘంలో అభిప్రాయభేదాలు ఏర్పడుతుంది 13, 14 ల్లో ముఖ్యపరిష్కారాలూ నూతన యత్నం లాభించకలవు లాభకరమైన ప్రయాణం చేస్తారు 15, 16 వ్యాపార స్వాస్థ్యలేమనులు లాభించకలవు శుభ పుణ్యకార్యాలు నెరవేరుతుంది ఆప్తుల సహాయం కలుగుతుంది

వృషభం (కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో 10 వస్త్రాలూ, వస్తువులూ కొనడం కలుగుతుంది 11 12 ల్లో వృత్తిలో క్రమ ఎక్కువ ఫలితం తక్కువ 13,14 ల్లో విశ్రాంతియుండదు విసుగు కలుగుతుంది వ్యాపారస్వాస్థ్యలేమన్లలో అత్యంత జాగ్రత్త అవసరం కష్టనష్టాలకు మేలు ఎక్కువ 15, 16 ల్లో సంఘ రాజకీయాల్లో ప్రతికూలతను మిందకలుగుతారు వ్యాపారం లాభించకలదు 10 శుభవార్త

మిథునం (మృగశిర 3, 4 పాదాలు ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 10 కుటుంబ ఆర్థికపరిస్థితులు తృప్తికరంగా యుండవు ఇరుగుపొరుగుతో కలహం కలుగుతుంది 11, 12 ల్లో ఆస్తిపంపాదన ప్రయత్నాలు నెరవేరుతుంది ప్రయాణం నూతన యత్నం లాభకరం అంతటిలో వ్యాపారవృత్తుల్లో ముఖ్య కార్యక్రమం సాగించడం అవసరం 13 నుండి ఆటంకాలు ఎక్కువ 18, 14 ల్లో ఆప్తులను కూడా సందేహించవలసియుంటుంది 15, 16 ఆరోగ్యభంగం

కర్కాటకం(పునర్వసు4,పుష్యమి,ఆశ్లేష)

ఈ వారంలో పరిస్థితులు యించుమించు గతవారంలో లాగేయుంటుంది గ్రహబలసమేలుగా సూచిస్తుంది కోరికలూ తీరుతాయి అయితే తలంపవచ్చు కాని మరికొంతకాలం పడుతుంది 10 చిన్న ప్రయాణం వినోదాలూ ఉత్సాహం కలిగించకలవు 11, 12 ల్లో మిత్రులపంతో సంకోచక ఖర్చులు చేస్తారు 13, 14 ల్లో అనుకూల మార్పులు కలుగుతుంది 15, 16 క్రమతో కూడిన ప్రయాణం, క్రమ, స్వల్పలాభం

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ఈ వారంలో 10 కార్యక్రమంఅగుతుంది చేతిలోని డబ్బులు జారిపోతుంది ఖర్చులు కూడా ఎక్కువ 11, 12ల్లో మిత్రుల సంతో పానికి ఖర్చులుచేస్తారు సంతోష ఉత్సాహాలతో కాలంగడుస్తుంది ప్రయాణం సాగుతుంది 13, 14 ల్లో ప్రతి ప్రయత్నానికీ ప్రగతులుంటాయి కలుగుతుంది కాని, చిరకాలసాధించకలుగుతారు 15,16 పరిస్థితులు లాభకరం శుభ వర్తమానం వస్తుంది

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో 10 నూతన మిత్రులు చేరుతారు కష్టసుఖాలు చెప్పుకోవడం కలుగుతుంది ఇలా కాలం గడుపుతూ ప్రయత్నించే కార్యం సాధింపబడుతుంది 11 12 ల్లో అకారణకలహం ఇంట్లో పెద్దలతో కలుగుతుంది 13, 14 ల్లో ప్రయాణం శుభసంపదింపులూ నూతనవస్తు వస్త్రాలుకొనడం శుభవార్త, 15, 16 ల్లో ఖర్చులకు మితియుండదు కంటికి బాధకలుగుతుంది

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి,విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో పామాన్య వ్యవహారాల్లో మీ ప్రయత్నం వృథాకాదు 10 సంఘంలో గౌరవాధిక్యతా ప్రయాణం శుభ పుణ్య కార్యాల్లో ప్రవేశం కలుగుతుంది. 11, 12 ల్లో వ్యాపార స్వాస్థ్యలేమన్లు లాభకరం గతవారంలో ఆగిన దౌత్యకార్యం సాధించ కలుగుతారు 13, 14 ల్లో బుద్ధకంవల్ల కార్యక్రమం సాగదు. వ్యాపారాల్లో పొరపాట్లు కలుగుతుంది 15, 16 ల్లో ఆప్త సమాగమం శుభవార్త

వృశ్చికం (విశాఖ 4 వ పాదం, అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారంలో 10 ఆరోగ్యభంగం ఆశాభంగం 11 మొదలు 14 వరకూ మిత్రులతో సంఘంలో గౌరవంగా కాలంగడుస్తుంది సంతోషకరమైన ప్రయాణం చేయకలుగుతారు మంచి కార్యాలకై డబ్బు ఖర్చు చేస్తారు 15, 16 ల్లో ఇతరుల సలహా పాటించవద్దు కోర్టు కచ్చేరీ వ్యవహారాలవల్ల క్రమ కలుగుతుంది

ధనుస్సు (మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో 18 ఉదయంవరకూ ఆరోగ్యభంగం, బలహీనం, ముఖ్య కార్యక్రమాన్ని సాగనివ్వవు విద్యార్థులకు చదువుసాగదు వ్యాపారం సందేహాలకు అవకాశం ఇస్తుంది పరిగా నిద్రపట్టదు 13, 14 ల్లో లాభకరమైన ప్రయాణం చేస్తారు సంఘంలో సంతోషం కలుగుతుంది 15, 16 ల్లో శుభవార్త వ్యాపారలాభం.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారంలో 10 ప్రయాణం జరుపకలుగుతారు 11 మొదలు 14 వరకూ ఆరోగ్యభంగం ఆశాభంగం పెట్టుబడులువద్దు యెంత క్రమపడినా కదలిక డబ్బు చేతికిరాదు మీ తాహతుకు తగని పనుల్లో ప్రవేశించడంవల్ల గౌరవానికి భంగకలుగుతుంది 15, 16 ల్లో ఆప్తుల సహాయంతో ఫలితాలు పొందగలుగుతారు ప్రయాణం లాభకరం శుభపుణ్యకార్యాలు విఘ్నంగా నెరవేరుతుంది

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

ఈ వారంలో 10 పరిస్థితులూ పెట్టుబడులూ నూతన ఉద్యోగానికి అనుకూలం 11, 12 ల్లో ప్రయాణంచేయకలసియుంటుంది వ్యాపార స్వాస్థ్యలేమన్లు లాభించకలవు 13, 14 ల్లో అకాలభోజనం, క్రమతో శుభకార్యనిర్వహణా కలుగుతుంది 15, 16 ఆరోగ్యభంగం ఆశాభంగం పరిస్థితులు 12 వరకూ అనుకూలంగాయుండి 13 నుండి పనుక తిరుగుతుంది జాగ్రత్త అవసరం

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో 10 విశ్రాంతి అవసరం మనస్సునకు విపరీతమైన ఆలోచనలు కలుగుతుంది 11, 12 ల్లో క్రమమీద కార్యక్రమం సాగించకలుగుతారు వ్యాపారంలో అనుకూల పరిస్థితులు కలుగుతుంది 13, 14 ల్లో క్రమతో కూడిన ప్రయాణం సంఘంలో మిత్రులతో సంతోషంతో కాలం గడుపుతారు 15, 16 ల్లో స్వాస్థ్యలేమన్ లాభకరం. ఆప్తుని గురించిన అపవాదు వింటారు.

డి డి మలాం

గుడ్డలకు మరకలాదు. వెంటనే తమపరచును చర్మం పగుళ్లు, పుళ్లు, గజ్జి, తామర మొదలైన జాటికి ప్రత్యేకమైన చికిత్స

పోర్ పేజీలు

మహాత్మా & కంపెనీ

కోరాసంగో, కలకత్తా 7.

డిస్ట్రిబ్యూటర్లు: రాజా మెడికల్ స్టోర్సు, విజయనగరం సిటీ.

Regd No. C D L 811

విజయ కమర్షియల్ బ్యాంక్ లి.

హెడ్ ఆఫీసు — విజయవాడ

బ్రాంచీలు - విజయవాడ, గవర్నరుపేట (విజయవాడ) నూజివీడు, మంగళగిరి ఏలూరు, కొవ్వూరు, తణుకు, తెనాలి

సీ జ ను డి పా - జి ట్లు

8 మాసములనుంచి 9 మాసములవరకు సీజనుడిపాజిట్లు రు 100/-లు లగాయతు అంగీకరింపబడును సంవత్సరమున